# కేంద్ర బడ్జెట్ 2024-25

## ముఖ్యాంశాలు

- మొత్తం బడ్జెట్– రూ.48,20,512 కోట్లు
- రెవెన్యూ వసూళ్లు– రూ.31,29,200 కోట్లు
- మూలధన వసూళ్లు– రూ.16,91,312 కోట్లు
- రెవెన్యూ వ్యయం– రూ.37,09,401 కోట్లు
- మూలధన వ్యయం– రూ.11,11,111 కోట్లు
- రెవెన్యూ లోటు– రూ.5,80,201 కోట్లు (జీడీపీలో 1.8 శాతం)
- వాస్తవిక రెవెన్యూ లోటు– రూ.1,89,423 కోట్లు (జీడీపీలో 0.6 శాతం)
- ద్రవ్యలోటు– రూ.16,13,312 కోట్లు (జీడీపీలో 4.9 శాతం)
- ప్రాథమిక లోటు– రూ.4,50,372 కోట్లు (జీడీపీలో 1.4 శాతం)

**కీలక రంగాల కేటాయింపులు**

- వ్యవసాయం– రూ.1,32,470 కోట్లు
- కమ్యూనికేషన్స్– రూ.1,37,293 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం– రూ.26,092 కోట్లు
- ఆరోగ్యం– రూ.90,958 కోట్లు
- రోడ్డు రవాణా– రూ.2,78,000 కోట్లు
- ఎరువుల శాఖ– రూ.1,68,500 కోట్లు
- విద్య– రూ.1,20,628 కోట్లు
- హోం శాఖ– రూ.2,19,643 కోట్లు

**కీలక పథకాల కేటాయింపులు**

- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి– రూ.60,000 కోట్లు
- జాతీయ ఆరోగ్య మిషన్ (అర్బన్)– రూ.28,783 కోట్లు
- ఉపాధి హామీ పథకం– రూ.86,000 కోట్లు
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన– రూ.84,671 కోట్లు
- స్వచ్ఛ భారత్– రూ.12,192 కోట్లు
- గరీబ్ కల్యాణ్ అన్న యోజన– రూ.2,05,251 కోట్లు
- ఆయుష్మాన్ భారత్– రూ.7,300 కోట్లు
- జల్ జీవన్ మిషన్– రూ.70,163 కోట్లు
- సమగ్ర శిక్ష– రూ.37,500 కోట్లు
- గ్రామ సడక్ యోజన– రూ.19,000 కోట్లు
- నదుల అనుసంధానం– రూ.4,000 కోట్లు

**సబ్సిడీలు**

**పెట్రో ఉత్పత్తులు**

- 2022–23– రూ.6,817 కోట్లు
- 2023–24– రూ.12,240 కోట్లు
- 2024–25– రూ.11,925 కోట్లు

**ఆహారం**

- 2022–23– రూ.2,72,802 కోట్లు
- 2023–24– రూ.2,12,332 కోట్లు
- 2024–25– రూ.2,05,250 కోట్లు

**ఎరువులు**

- 2022–23– రూ.2,51,339 కోట్లు
- 2023–24– రూ.1,88,894 కోట్లు
- 2024–25– రూ.1,64,000 కోట్లు

**ధరలు తగ్గేవి**

- కొన్ని రకాల క్యాన్సర్ మందులు
- మెడికల్ ఎక్స్‌రే యంత్రాలు
- మొబైల్ ఫోన్లు, చార్జర్లు
- చేపలు, రొయ్యల మేత
- తోలు వస్తువులు
- పాద రక్షలు
- వస్త్రాలు, బంగారం, వెండి

**ధరలు పెరిగేవి**

- బంగారు కడ్డీలు
- కృత్రిమ ఆభరణాలు
- సిగరెట్లు
- వంటగది చిమ్నీలు
- కాంపౌండ్ రబ్బర్
- కాపర్ స్క్రాప్
- దిగుమతి చేసుకున్న టెలికాం పరికరాలు
- 2024 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చడమే లక్ష్యమని వెల్లడి
- GYAN– ఈ 4 వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చారు.
- G– గరీబ్, Y– యువ, A– అన్నదాత, N– నారీ




**రూపాయి రాక**

- ఆదాయ పన్ను– 19 శాతం
- కేంద్ర ఎక్సైజ్ సుంకం– 5 శాతం
- జీఎస్‌టీ పన్నులు– 18 శాతం
- కార్పొరేషన్ పన్ను– 17 శాతం
- కస్టమ్స్ సుంకం– 4 శాతం
- పన్నేతర ఆదాయం– 9 శాతం
- అప్పులు– 27 శాతం
- రుణేతర మూలధన రాబడి– 1 శాతం



**రూపాయి పోక**

- పన్నులు, సుంకాల్లో రాష్ట్రాల వాటా– 21 శాతం
- వడ్డీ చెల్లింపులు– 19 శాతం
- కేంద్ర రంగ పథకాలు– 16 శాతం
- రక్షణ– 8 శాతం
- కేంద్ర ప్రాయోజిత పథకాలు– 8 శాతం
- ఆర్థిక సంఘం బదిలీలు, ఇతర బదిలీలు– 9 శాతం
- రాయితీలు– 6 శాతం
- పింఛన్లు– 4 శాతం
- ఇతర వ్యయం– 9 శాతం

**బడ్జెట్ థీమ్**

- ఎంప్లాయ్‌మెంట్
- స్కిల్లింగ్
- ఎంఎస్ఎంఈఎస్
- మిడిల్ క్లాస్

**నవ ప్రాధాన్యతలు**

**1) వ్యవసాయ రంగంలో ఉత్పాదకత**

- వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్ల కేటాయింపులు
- అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకునే 109 రకాల కొత్త వంగడాలు రైతులకు అందుబాటులోకి
- రెండేండ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ సాగు బాట పట్టేలా చర్యలు



**బడ్జెట్ సమగ్ర స్వరూపం** (రూ.కోట్లలో)

| | 2022–2023 వాస్తవ గణాంకాలు | 2023–2024 సవరించిన అంచనాలు | 2023–2024 తాత్కాలిక వాస్తవ గణాంకాలు | 2024–2025 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| 1. రెవెన్యూ వసూళ్లు | 23,83,206 | 26,99,713 | 27,28,412 | 31,29,200 |
| 2. పన్ను ఆదాయం | 20,97,786 | 23,23,918 | 23,26,524 | 25,83,499 |
| 3. పన్నేతర ఆదాయం | 2,85,421 | 3,75,795 | 4,01,888 | 5,45,701 |
| 4. మూలధన వసూళ్లు | 18,09,951 | 17,90,773 | 17,14,130 | 16,91,312 |
| 5. రుణాల తిరిగి వసూళ్లు | 26,161 | 26,000 | 27,338 | 28,000 |
| 6. ఇతర మూలధన వసూళ్లు | 46,035 | 30,000 | 33,122 | 50,000 |
| 7. అప్పులు, ఇతర వసూళ్లు | 17,37,755 | 17,34,773 | 16,53,670 | 16,13,312 |
| 8. మొత్తం వసూళ్లు | 41,93,157 | 44,90,486 | 44,42,542 | 48,20,512 |
| 9. మొత్తం వ్యయం | 41,93,157 | 44,90,486 | 44,42,542 | 48,20,512 |
| 10. రెవెన్యూ ఖాతా | 34,53,132 | 35,40,239 | 34,94,036 | 37,09,401 |
| 11. వడ్డీ చెల్లింపులు | 9,28,517 | 10,55,427 | 10,63,871 | 11,62,940 |
| 12. మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు | 3,06,264 | 3,21,190 | 3,03,787 | 3,90,778 |
| 13. మూలధన ఖాతా | 7,40,025 | 9,50,246 | 9,48,506 | 11,11,111 |
| 14. రెవెన్యూ లోటు (10-1) | 10,69,926 (4.0%) | 8,40,527 (2.8%) | 7,65,624 (2.6%) | 5,80,201 (1.8%) |
| 15. ప్రభావిత రెవెన్యూ లోటు (14-12) | 7,63,662 (2.8%) | 5,19,337 (1.8%) | 4,61,837 (1.6%) | 1,89,423 (0.6%) |
| 16. ద్రవ్య లోటు-(1+5+6) | 17,37,755 (6.4%) | 17,34,773 (5.8%) | 16,53,670 (5.6%) | 16,13,312 (4.9%) |
| 17. ప్రాథమిక లోటు (16-11) | 8,09,238 (3.0%) | 6,79,346 (2.3%) | 5,89,799 (2.0)% | 4,50,372 (1.4%) |

- రైతులు, వారి భూములు కవరేజీ తదితరాల కోసం మూడేండ్లలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి

**2) నైపుణ్యాభివృద్ధి**

- ఏ పథకంలోనూ లబ్ధిదారులు కాని యువతకు ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల దాకా రుణాలు.
- 5 సంవత్సరాల్లో 20 లక్షల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ.
- ఉద్యోగికి, యజమానికి లాభించేలా పీఎఫ్ ప్రోత్సాహకాలు తదితరాలు.
- ప్రత్యేకించి మహిళల కోసం పలు చర్యలు.
- 5 పథకాలతో కూడిన సమగ్ర 'ప్రధాన మంత్రి ప్యాకేజీ'

**3) మానవ వనరుల అభివృద్ధి సామాజిక న్యాయం**

- పలు రాష్ట్రాల్లో పారిశ్రామిక, హెరిటేజ్ కారిడార్ల అభివృద్ధి
- 63 వేల గిరిజన గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక పథకం
- మహిళలు, బాలికల అభ్యున్నతి పథకాలకు రూ.3 లక్షల కోట్లు
- ఈశాన్య ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**4) నిర్మాణ సేవ రంగాలు**

- తయారీ రంగంలో ఎంఎస్ఎంఈల కోసం రుణ హామీ పథకాలు
- థర్డ్ పార్టీ గ్యారంటీ లేకుండా రూ.100 కోట్ల దాకా రుణాలు
- ముద్రా రుణాల పరిమితి రూ.20 లక్షలకు పెంపు
- ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఈ కామర్స్ ఎగుమతి హబ్‌లు

**5) పట్టణాభివృద్ధి**

- 30 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న 14 నగరాల సమగ్రాభివృద్ధికి రవాణా ఆధారిత ప్రణాళికలు, వ్యూహాలు
- ప్రధాని పట్టణ ఆవాస్ యోజన 2.0 కింద కోటి మంది పట్టణ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఇళ్లు
- ఎంపిక చేసిన నగరాల్లో వచ్చే ఐదేండ్లలో ఏటా 100 చొప్పున వీధి మార్కెట్లు

**6) ఇంధన భద్రత**

- ఉపాధి, వృద్ధి తదితరాలతో పాటు పర్యావరణహితాన్ని దృష్టిలో పెట్టుకుంటూ సంప్రదాయేతర ఇంధన వనరులకు మరింత ప్రోత్సాహం.
- కరెంట్ నిల్వ కోసం పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులకు ప్రోత్సాహం ప్రైవేట్ రంగ భాగ్యస్వామ్యంలో చిన్న, మాడ్యూల్ అణు రియాక్టర్ల అభివృద్ధి.

**7) మౌలిక సదుపాయాలు**

- దీర్ఘకాలిక లక్ష్యంతో రూ.11.11 లక్షల కోట్ల కేటాయింపులు, రాష్ట్రాలకు దీర్ఘకాలిక వడ్డీలేని రుణాలకు రూ.1.5 లక్షల కోట్ల కేటాయింపులు
- పలు రాష్ట్రాల్లో పర్యాటక తదితర కారిడార్ల అభివృద్ధి

**8) ఇన్నోవేషన్ రీసెర్చ్**

- పరిశోధన, నమూనా అభివృద్ధి కోసం అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫండ్
- ప్రైవేట్ రంగ సమన్వయంతో పరిశోధనలు, ఆవిష్కరణలకు ప్రోత్సాహమిచ్చేందుకు రూ.లక్ష కోట్ల ఫైనాన్సింగ్ పూల్
- అంతరిక్ష ఆర్థికాన్ని వచ్చే పదేండ్లలో కనీసం 5 రెట్లు విస్తరణ, అందుకు ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయింపు.

**ఆదాయ పన్ను**

**కొత్త పన్ను విధానంలో ఇప్పటివరకు ఉన్న శ్లాబులు**

| ఆదాయం (రూపాయల్లో) | పన్ను% |
|---|---|
| 3,00,000 వరకు | లేదు |
| 3,00,001-6,00,000 | 5 |
| 6,00,001-9,00,000 | 10 |
| 9,00,001-12,00,000 | 15 |
| 12,00,001-15,00,000 | 20 |
| 15,00,001 ఆ పైన | 30 |

**2024-25 కొత్త బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం**

| ఆదాయం (రూపాయల్లో) | పన్ను% |
|---|---|
| 3,00,000 వరకు | లేదు |
| 3,00,001-7,00,000 | 5 |
| 7,00,001-10,00,000 | 10 |
| 10,00,001-12,00,000 | 15 |
| 12,00,001-15,00,000 | 20 |
| 15,00,001 ఆ పైన | 30 |

**పాత పన్ను విధానం**

| ఆదాయం (రూపాయల్లో) | పన్ను% |
|---|---|
| **సాధారణ వ్యక్తులకు** | |
| 2,50,000 వరకు | లేదు |
| 2,50,001-5,00,000 | 5 |
| 5,00,001-10,00,000 | 20 |
| 10,00,001 ఆపైన | 30 |
| **60–85 ఏళ్ల వారికి** | |
| 3,00,000 వరకు | లేదు |
| 3,00,001-5,00,000 | 5 |
| 5,00,001-10,00,000 | 20 |
| 10,00,001 ఆ పైన | 30 |
| **85 ఏళ్లు దాటినవారికి** | |
| 5,00,000 వరకు | లేదు |
| 5,00,001-10,00,000 | 20 |
| 10,00,001 ఆపైన | 30 |

**9) భావితర సంస్కరణలు**

- భూములన్నింటికీ ప్రత్యేక ల్యాండ్ పార్సిల్ ఐడెంటిఫికేషన్ నంబర్ లేదా భూ ఆధార్
- భూ రిజిస్ట్రీ ఏర్పాటు, రైతుల రిజిస్ట్రీలో లింకేజీ
- జీఐఎస్ (జాగ్రఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) మ్యాపింగ్‌తో పట్టణ ప్రాంత భూ రికార్డుల డిజిటలైజేషన్
- అన్ని రకాల కార్మిక సేవలు ఒకతాటిపైకి, సంబంధిత పోర్టళ్లతో ఈ–శ్రమ్ పోర్టల్ అనుసంధానం.

**గిరిజనుల సామాజిక, ఆర్థికాభ్యున్నతి**

**జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్**

- గిరిజనుల సామాజిక, ఆర్థిక పరిస్థితుల మెరుగుదలకు కేంద్రం బడ్జెట్‌లో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టింది.
- వారి సంక్షేమాన్ని ఆకాంక్షించి 'ప్రధాన మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్'కు శ్రీకారం చుడుతున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.
- అత్యధిక గిరిజన జనాభా ఉన్న గ్రామాలు, జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నామని 63,000 గిరిజన గ్రామాల్లోని 5 కోట్ల మంది గిరిజనులకు 'జన జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్' కింద లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

**పెట్టుబడుల ఉపసంహరణ**

- 2024–25 ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాన్ని రూ.50,000 కోట్లుగా బడ్జెట్‌లో కేంద్రం నిర్దేశించుకుంది.

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

